డబుల్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలి

చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



జగద్గిరిగుట్ట సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద, నేతలు

కుత్బుల్లాపూర్, మే 2: డబుల్ బెడ్‌రూమ్ సముదాయాల్లో కనీస మౌలిక వసతులను కల్పించలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శుక్రవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్, డి.పోచంపల్లి, బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులైన నీరు, భూగర్భ డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వేసవికాలంలో తాగునీటి సరఫరా సరిగా లేదన్నారు.మరోపక్క డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించలేక ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఇళ్లలోని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తూ వేధిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...ప్రతి పేదవారు ఆత్మగౌరవంగా బతకాలనే ఆలోచనతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ సముదాయాల వద్ద మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, డిమాండ్‌కు తగ్గ మంచినీటి సరఫరా లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. అనంతరం మౌలిక వసతుల కల్పనపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, ఇబ్రహీం పాల్గొన్నారు.

నాయకులు అభివృద్ధి కారకులు కావాలి

జగద్గిరిగుట్ట:తమ ప్రాంతంలో పనులు జరుగుతుంటే పార్టీలకతీతంగా నాయకులు అభివృద్ధి కారకులు కావాలి కానీ నిరోధకులు కాదని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హితవు పలికారు. జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్‌లో రూ.20లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్డును శుక్రవారం కార్పొరేటర్ జగన్‌తో కలిసి ప్రారంభించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పరిచామని ప్రస్తావించారు. నగరం కాంక్రీట్ జంగల్‌గా మారి విద్యార్థులకు సరైన వసతులులేని నేపథ్యంలో గత ప్రభుత్వం రూ.3కోట్లు మంజూరు చేసి ఇండోర్ స్టేడియం నిర్మించిందన్నారు. స్థానికులతో మాట్లాడి మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, వేణు యాదవ్, హనుమంతు, సంతోష్, బాబుగౌడ్, మల్లేశ్ గౌడ్, పాపిరెడ్డి, ప్రభాకర్, బసప్ప, రవీందర్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కుత్బుల్లాపూర్, మే 2: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల వైఫల్యంపై, అసమర్థ పాలనపై నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి గల తేడాను వ్యక్తం చేసేలా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పని చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. ఛలో వరంగల్ ఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో శుక్రవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132-జీడిమెట్ల డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా ముస్లింల ర్యాలీ

కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నమాజ్(ప్రార్థన)అనంతరం, ఎల్లమ్మబండ చౌరస్తాలోని మిసైల్ మెన్ ఏ పీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని. పాకిస్థాన్ మర్దబాద్, డౌన్ డౌన్, హిందూస్థాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ముస్లిం యువకులు, మత పెద్దలు భారీగా పాల్గొన్నారు.

– మియాపూర్, మే 2

పదిలో సత్తా చాటిన నార్త్ సిటీ హైస్కూల్ విద్యార్థులు

అనుష్క మానే — వివేక్

దుండిగల్, మే 2: ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి, సూరారం, వెంకట్రాంనగర్‌లోని నార్త్ సిటీ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలలకు చెందిన అనుష్క మానే అనే విద్యార్థిని మొత్తం 600 లకు గాను 586 మార్కులు సాధించగా, వివేక్ 571 మార్కులు సాధించారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ కోలా వెంకటేశ్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. మొత్తం ఏడాది 118 మంది పరీక్షలు రాయగా, 96 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

మైనార్టీ రెసిడెన్షియల్ హైస్కూల్‌లో..

బాలానగర్, మే 2: ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ మల్లికార్జునకాలనీలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో తమ ప్రతిభను కనబరిచారు. 43 మంది విద్యార్థులకు గాను 43 మంది ఉత్తీర్ణులయ్యారు. స్కూల్లో జీపీఏ 544 మార్కులు సాధించి కే.నవీన్‌కుమార్ స్కూల్ టాపర్‌గా నిలిచాడు. యోగేందర్ జీపీఏ 525, రేవంత్ రెడ్డి 517, సాయి గణేష్ 516, సాహిల్ రేజ 507 మార్కులు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు స్కూల్ కోఆర్డినేటర్ కల్పన తెలిపారు.

జూన్ చివరిలోగా కొత్త మహిళా సంఘాలు

మియాపూర్, మే 2: సర్కిల్ పరిధిలో జూన్ చివరి కల్లా కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి సూచించారు. వార్డుల వారీగా ప్రత్యేక బృందాలు పర్యటించి ప్రతి మహిళను సభ్యురాలిగా చేసేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. చందానగర్ సర్కిల్ టీఎల్ఎఫ్ ప్రత్యేక సమావేశం శుక్రవారం కార్యాలయంలోని సమావేశం మందిరంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ..సర్కిల్ వ్యాప్తంగా 3782 నూతన సంఘాల ఏర్పాటును గడువులోగా పూర్తి చేయాలన్నారు. మహిళలలో పొదుపు లక్ష్యాన్ని పెంపొందించాలని మోహన్‌రెడ్డి తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తులు సర్కిల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అర్హులైన వారు పెన్షన్ దరఖాస్తులను సర్కిల్ కార్యాలయంలో సమర్పించాలని మోహన్‌రెడ్డి కోరారు. యూసీడీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

తులసీనగర్‌ను అభివృద్ధి చేశాం

అల్లాపూర్,మే2: సంక్షేమ సంఘం అధ్యక్షుడు సామ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ... గత మూడు పర్యాయాలు తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న తులసీనగర్ నివాసితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబియా బేగం సహకారంతో తులసీనగర్‌ను అభివృద్ధి పరచామన్నారు. ప్రతి రెండేండ్లకు ఒక సారి తులసీనగర్ సంఘానికి జరిగే ఎన్నికల్లో భాగంగా అధ్యక్షుడిగా తన కాలపరిమితి ముగియడంతో తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. మే 11న తిరిగి మళ్లీ సమావేశం నిర్వహించి.. ఎన్నికల అధికారులను ఎన్నుకొని వారి ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళ్లాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. సాంబయ్య, బండారు, నరేశ్, సూర్యచంద్ర,శేఖర్‌చారి, సత్తమ్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, మే 2: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు.నియోజకవర్గం పరిధి దుండిగల్ మున్సిపాలిటీ, శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శంభీపూర్ కృష్ణ గారిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

30 ఏళ్ల పోరాటం అనంతరం సాధించుకున్న వర్గీకరణను ఆకాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డును అందుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి అనుమకొండ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. 30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణకై పోరాటం చేసి విజయతీరం చేర్చిన మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించినందుకు సంతోషంగా ఉన్నదన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్, మాదిగ ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ, దళిత సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్,మే2

శ్రీలా పార్క్ ఫ్రైడ్‌లో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 2: కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ శ్రీలా పార్క్ ఫ్రైడ్‌లోని శ్రీమదలర్మేల్ మంగ, పద్మావతి సమేత శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ప్రత్యేక పూజలతో పాటు శ్రీవార్ల గరుడోత్సవం, శ్రీవార్ల ఉత్సవమూర్తుల ఊరేగింపు పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శనివారం మహా పూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రస్నానం పూజలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలలో ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ కుర్మయ్యగారి కొండలరావు కోరారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఓదార్పు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, మే 2: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఓదార్పునిస్తున్నాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలానగర్ మండల కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీకి ఆయనతోపాటు కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీశ్ గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 140 చెక్కులను వారు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆడబిడ్డల పెండ్లికి సాయపడేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ పథకం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అన్నారు. ఆడపడుచుల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఆసరాగా నిలిచాయని తెలిపారు. హామీలు ఇచ్చి నెరవేర్చనీ సీఎం రేవంత్ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగమణి లతో పాటు సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ

కేపీహెచ్‌బీ కాలనీ: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్పల్లి క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు రూ. 7.13 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు

రైతులకు న్యాయం చేసి..చెరువును సుందరీకరించాలి

నల్ల చెరువులో పట్టాభూములు కలిగిన రైతులకు న్యాయం చేస్తూ... చెరువును సుందరీకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో హైడ్రా అధికారులతో సమావేశమై చెరువు సుందరీకరణ పనులపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నల్లచెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లను పరిధిలను పక్కాగా గుర్తించాలని, పట్టా భూములు కలిగిన రైతులకు టిడిఆర్ రూపంలో నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరారు.

తులం బంగారం ఏమైంది..

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయంతోపాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు వాగ్దానం చేశారని, ఏడాదిన్నర గడుస్తున్నా నేటికీ తులం బంగారం ఇవ్వడం లేదని ఎమ్మెల్యే కృష్ణారావు విమర్శించారు. శుక్రవారం కూకట్పల్లి మండల కార్యాలయంలో 80 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, పగడాల శిరీష బాబురావు, సబిహా బేగం, ఎంఈఓ స్వామి పంపిణీ చేశారు. పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు

ఎమ్మెల్యే కృష్ణారావును కలిసిన బీఆర్ఎస్ నేతలు

కొండాపూర్: శేరిలింగంపల్లి ఇన్‌చార్జి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆయన కార్యాలయంలో శుక్రవారం చందానగర్ బీఆర్ఎస్ నాయకుడు పారునంది శ్రీకాంత్ పలువురు నేతలతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం చేయడంలో రెండు నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున ప్రజలు సభకు హాజరవడంలో కీలకంగా వ్యవహరించిన కృష్ణారావుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎండి సలీం, ఎన్ మల్లేష్ యాదవ్, ఎండి అప్సర్, డి గిరి, ఎం ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి తీవ్రగాయాలు

శేరిలింగంపల్లి, మే 2:ఎల్క్ట్రిక్ కేబుల్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తీవ్రగాయాలకు గురైన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గచ్చిబౌలిలోని డెలిగేట్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో గత మూడేండ్లుగా పనులు చేస్తున్న శ్రీకాకుళానికి చెందిన వై.ఉపేందర్(23) గురువారం గచ్చిబౌలి ఇంద్రనగర్ సమీపంలో జీప్ షోరూం సమీపంలో విద్యుత్ కేబుల్ మరమ్మతులు చేస్తున్నాడు. మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించి ఫ్లైఓవర్ వద్ద ఎల్క్ట్రికల్ పనులు చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురైన ఔట్‌సోర్సింగ్ కార్మికుడు ఉపేందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. తోటి సిబ్బంది అతడిని చికిత్స కోసం స్థానికంగా ఓ హాస్పిటల్‌కు తరలించగా.. చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సహకారంతోనే మెరుగైన శాంతిభద్రతలు

ప్రజా సహకారంతోనే మెరుగైన శాంతిభద్రతలు ఏర్పడుతాయని వల్లగనగర్ డీసీపీ సురేశ్‌కుమార్ అన్నారు. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రజలతో మమేకమయ్యేలా సేవా కార్యక్రమాల్లోనూ పోలీసులు ముందు ఉండటం అభినందనీయమన్నారు. ఏసీబీ హనుమంతరావు, సీఐ నరసింహ, పోలీసులు, నేతలు పాల్గొన్నారు.

– జగద్గిరిగుట్ట, మే 2

నామమాత్రంగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

దుండిగల్, మే 2:నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అధికారులు చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు నామమాత్రంగా చేపట్టడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ,నిజాంపేట్, ప్రగతినగర్లలో అనుమతులు లేకుండా, అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులకు ఫిర్యాదులు అందాయి. శుక్రవారం నిజాంపేటలోని సైదప్ప కాలనీ సమీపంలో ఉన్న రెండు నిర్మాణాలను కూల్చివేసే పనులను కిందిస్థాయి సిబ్బందికి అధికారులు అప్పగించారు. అక్రమార్కుల పట్ల అధికారులకు, సిబ్బందికి అంత ప్రేమ ఎందుకో...? తెలియడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీని వివరణ కోరగా.. తన దృష్టికి ఈ విషయం రాలేదని, పరిశీలిస్తానని పేర్కొనడం గమనార్హం.

రోడ్డు ఆక్రమణల తొలగింపు

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలను హైడ్రా అధికారులు మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి శుక్రవారం తొలగించారు. మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలో పలు ఆక్రమణలను తొలగించిన అధికారులు బౌరంపేట, సింహపురి కాలనీలోని బౌరంపేట-వీఎన్ఆర్ కాలేజ్ రోడ్‌లో రోడ్డును ఆక్రమించి వెలసిన ప్రహరీ గోడలను జేసీబీలతో తొలగించారు. ఇక్కడ ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. హైడ్రా సిబ్బందితోపాటు దుండిగల్ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తి రిమాండ్

కుత్బుల్లాపూర్, మే 2: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరిపై ఓ వ్యక్తి మద్యం మత్తులో దాడి చేయగా.. ఆ వ్యక్తిని రిమాండ్‌కు తరలించిన సంఘటనపేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది.సుభాష్‌నగర్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ హసీం గత నెల 29వ తేదీన సాయంత్రం తన స్నేహితుడితో కలిసి పీబీ ఇంజినీరింగ్ వర్క్స్ కంపెనీ సమీపంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వెనకాల నుంచి సుభాష్‌నగర్ ప్రాంతానికి చెందిన కొత్తగూడ సాయి తేజ(31)మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వెళ్తూ నడుచుకుంటూ వెళ్తున్న వారిని ఢీకొట్టాడు. అనంతరం సాయితేజ వారిపై దాడి చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

నైపుణ్యం పెంపునకు వేసవి శిక్షణ శిబిరాలు

బాలానగర్, మే 2: విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం కోసం వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు బాలనగర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) హరి చందర్ పేర్కొన్నారు. శుక్రవారం బాలానగర్ చేరబండ రాజునగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ..ఈనెల ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు బాలనగర్ మండలంలోని సీబీఆర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్, బబ్బుగూడలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాల్లో స్పోకెన్ ఇంగ్లిష్, స్టోరీ టెల్లింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఫిజికల్ వెల్నెస్ ఆక్టివిటీస్, యోగ, ఇండోర్ గేమ్స్, మెడిటేషన్, క్రియేటివ్ ఆర్ట్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మెహందీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ శిక్షణ శిబిరాలకు పంపించి సద్వినియోగం చేసుకునే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈఓ హరిచంద్ర సూచించారు.

కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

సమావేశంలో మాట్లాడుతున్న కాసాని వీరేశ్ ముదిరాజ్

దుండిగల్, మే 2: దేశవ్యాప్తంగా కులగలన చేపడుతామని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ అన్నారు. చక్కటి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి వర్గానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టనున్న జనాభా లెక్కింపులో భాగంగా కులగణన సైతం చేపడుతామని పేర్కొన్న నేపథ్యంలో శుక్రవారం ఆయన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సబండ వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి వారిలో చైతన్యం తేవాలని దృఢ సంకల్పంతో బీసీ కులాలన్నింటిని ఏకం చేసి ఉద్యమాన్ని నడిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆయనతోప